అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

- నర్సంపేట ఎన్నికల అధికారి కృష్ణవేణి
- నేడే ఓట్ల లెక్కింపు
- సర్వం సిద్ధం చేసిన అధికారులు

కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న నర్సంపేట ఎన్నికల అధికారులు

నర్సంపేట, డిసెంబర్ 2: నర్సంపేట శాసనసభ ఓట్ల లెక్కింపును వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నర్సంపేట ఎన్నికల అధికారి కృష్ణవేణి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల ఏజెంట్లకు అవసరమైన గుర్తింపు కార్డులు అందజేసినట్లు వెల్లడించారు. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందని, అనంతరం ఈవీఎంల ఓట్లు లెక్కిస్తారని వివరించారు. నర్సంపేట నియోజకవర్గంలో 87.87 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు. మొత్తం 2,32,179 మంది ఓటర్లకు 2,04011 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పటిష్ట భద్రతా నడుమ ఓట్ల లెక్కింపు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, ఆర్వో కృష్ణవేణి ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలు, ఏర్పాట్లను ఎన్నికల అబ్జర్వర్ అనిల్ రామకృష్ణతో కలిసి పరిశీలించారు. జిల్లా పరిధి మాస్టర్ ట్రైనర్ పట్టాభితో కౌంటింగ్‌లో అనుసరించాల్సిన నియమ నిబంధనలపై కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇప్పించారు. ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఓట్ల లెక్కింపును 21వ రౌండ్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ హాళ్ల లోకి మొబైళ్లు నిషేధమన్నారు. ఒక్కో టేబుల్‌కు ముగ్గురు చొప్పున మొత్తం 42 మంది ఉంటారని వివరించారు. వారిలో మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు ఉన్నట్లు వెల్లడించారు. ఆమె వెంట నర్సంపేట, నల్లబెల్లి తహసీల్దార్లు విశ్వప్రసాద్, రాజేశ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నేడు ఎనుమాముల వద్ద 144 సెక్షన్

కాశీబుగ్గ, డిసెంబర్ 2: వరంగల్ 14వ డివిజన్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో వరంగల్ తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, నర్సంపేట, పరకాల నియోజకవర్గాల కౌంటింగ్ ఉన్నందున చుట్టుపక్కల 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మామునూరు ఏసీపీ సి.సతీశ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్‌లోకి జిల్లా రెవెన్యూ అధికారులు, జిల్లా పోలీస్ అధికారులు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మాత్రమే అనుమతి ఉందని స్పష్టం చేశారు. మార్కెట్ లోకి సామాన్య ప్రజలకు అనుమతి లేదని, పరిసరాల్లో ఎవరూ గుమికూడొద్దని సూచించారు. అలాగే, ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదని పేర్కొన్నారు. గేట్ నంబర్-2 నుంచి లోనికి ప్రవేశం ఉందని, అభ్యర్థులు, పోలింగ్ కౌంటింగ్ స్టాఫ్, ఏజెంట్లు, పాత్రికేయులు గమనించాలని కోరారు. వారి వెంట తెచ్చుకున్న వాహనాలను మార్కెట్ పరిధిలోని పత్తి, మిర్చి, పల్లి యార్డుల్లో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే, కౌంటింగ్ హాల్‌లో సెల్‌ఫోన్లకు అనుమతి లేదన్నారు. కాశీబుగ్గ నుంచి మొగిలిచెర్లకు వెళ్లే సామాన్య ప్రజల వాహనాలు బాలాజీనగర్ జంక్షన్ నుంచి వంద ఫీట్ల రోడ్డు ద్వారా నర్సంపేట మెయిన్‌రోడ్డు వైపు నుంచి వెళ్లాలని కోరారు. అలాగే, రెడ్డిపాలెం జంక్షన్ నుంచి వచ్చే వాహనదారులు గొర్రెకుంట మీదుగా వెళ్లాలని సూచించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి

9న కిట్స్‌లో 39, 40 ఎన్యువల్ గ్రాడ్యుయేషన్ డే

హసన్‌పర్తి, డిసెంబర్ 2: ఎర్రగట్టుగుట్ట కిట్స్ కళాశాలలోని ప్లే పిట్స్‌లో ఈ నెల 9న 39, 40 ఎన్యువల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం 2018-22, 2019-23 సంవత్సరం బ్యాచ్ విద్యార్థుల 39, 40వ గ్రాడ్యుయేషన్ డేకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన (ఎల్‌టీఐ మైండ్ ట్రీ కంపెనీ) వైస్ ప్రెసిడెంట్, గ్లోబెల్ హెడ్ ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ యాప్స్, సేల్స్ ఫోర్స్ అమర్‌నాథ్ జూలూరి హాజరు కానున్నట్లు చెప్పారు. అలాగే, 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 14 మందికి బంగారు పతాకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోమల్ రెడ్డి, రాజగోపాల్, పీఆర్వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ముగిసిన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

ఖిలావరంగల్, డిసెంబర్ 2: వరంగల్ బొల్లికుంటలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో నిర్వహించనున్న 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శుక్రవారం రాత్రి ముగిశాయి. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 150 యూనిట్ల రక్తం సేకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమల్‌యాదవ్‌తోపాటు ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్ రసజ్ఞ

నర్సంపేటరూరల్, డిసెంబర్ 2: విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకుంటేనే ఉద్యోగ సాధన సులభతరం అవుతుందని రిసోర్స్‌పర్సన్ కే రసజ్ఞ, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. లక్నేపల్లిలోని బీట్స్ కళాశాలలో శనివారం బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులకు నెట్వర్క్ సిములేషన్-2పై అవగాహన సదస్సు నిర్వహించారు. నెట్వర్క్ సిములేషన్-2 అనేది ప్రధానంగా పరిశోధన, బోధనలో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. సదస్సులో ప్రిన్సిపాళ్లు డాక్టర్ వీఎస్ హరిహరన్, బిట్స్ సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ఏవో సలేంద్ర సురేశ్, కోశాధికారి డాక్టర్ వన జారెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నారాయణ, ఈసీఈ విభాగాధిపతులు డాక్టర్ మోహన్‌దాస్, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

పాల్యూషన్‌పై అవగాహన

లక్నేపల్లిలోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ కళాశాలలో శనివారం సాయంత్రం విద్యార్థులకు నేషనల్ పాల్యూషన్ కంట్రోల్ డే, వరల్డ్ పాపులేషన్ కంట్రోల్ డేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ కర్బణ పదార్థాలు ఎక్కువగా వాడడం వల్ల వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. అధిక జనాభా వల్ల అనేక నష్టాలు ఉన్నాయని వివరించారు. సదస్సులో బిట్స్ ఏవో సలేంద్ర సురేశ్, విభాగాధిపతులు మనీశ్, రవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వరంగల్‌లో అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం

కాశీబుగ్గ, డిసెంబర్ 2: వరంగల్ 19వ డివిజన్ ఓసిటీ రోడ్డులోని శ్రీసీతారామాంజనేయ హరిహరపుత్ర అయ్యప్పస్వామి శివపంచాయతన ఓంకారేశ్వర నాగేంద్రస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. జనవరి 5వ తేదీ వరకు నిత్యం మధ్యాహ్నం 12.30 గంటలకు దాతలు, అయ్యప్పస్వాములు, భక్తుల సహకారంతో అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ఈ నెల 10న పంబారట్టు, 18న సుబ్రమణ్యస్వామి కల్యాణోత్సవం, 27న అయ్యప్పస్వామి మహాపడి పూజ, జనవరి 3న కలశపూజ నిర్వహించనున్నట్లు వివరించారు. దాతలు 9700485111, 92937 01910, 9848294028, 9951890637 ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల నంబర్లలో సంప్రదించాలని కోరారు.

సీతారామాంజనేయస్వామి ఆలయం

అందుబాటులో ఎన్ఎంఎంఎస్ పరీక్ష హాల్‌టికెట్లు

గిర్మాజీపేట, డిసెంబర్ 2: ఈ నెల 10న నిర్వహించనున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని, http://bse. telangana.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఈవో వాసంతి సూచించారు. గత ఏడాది పరీక్ష రాసి ఎంపికైన విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ నుంచి ఈ నెల 31లోగా వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. హెచ్ఎంలు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో బయోమెట్రిక్ చేసుకునేందుకు జిల్లా మేనేజర్ రాజబోయిన లావణ్యను 72177 38063 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

విజయోత్సవ ర్యాలీలు, సభలు నిషేధం

నర్సంపేట, డిసెంబర్ 2: నేడు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, విజయోత్సవ సభలు నిర్వహించొద్దని నర్సంపేట ఏసీపీ తిరుమల్ సూచించారు. ఎన్నికల నియమావళి, 144 సెక్షన్ అమల్లో ఉన్నందున నర్సంపేట నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఫలితాలు వెలువడే క్రమంలో పటాకులు కాల్చడం, డీజే సౌండ్స్ పెట్టొద్దని, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టొద్దని, గుంపులుగా తిరుగొద్దని, బైక్, ఇతర ర్యాలీలు నిర్వహించకూడదని సూచించారు. అలాగే, గెలిచిన అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానులు ఓడిపోయిన అభ్యర్థులు, కార్యకర్తల ఇండ్ల ఎదుట ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడొద్దని హెచ్చరించారు. కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అనారోగ్యంతో కళాకారుడి మృతి

భిక్షమాచారి(ఫైల్)

నర్సంపేట, డిసెంబర్ 2: పట్టణానికి చెందిన తెలంగాణ పద్యనాటక ఉత్తమ అవార్డు గ్రహీత, కళాకారుడు శ్రీరామోజు భిక్షమాచారి(80) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. నర్సంపేటకు చెందిన ఆయన చిన్ననాటి నుంచి రంగస్థల కళాకారుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. పౌరాణిక, సాంఘిక నాటకాలు వేస్తూ అద్భుత ప్రతిభ కనబర్చారు. కళారంగంలో ఆయన పలు అవార్డులు అందుకున్నారు. భిక్షమాచారి మృతిపై కళాశారులు, స్వర్ణకారుల సంఘం, సీనియర్ సిటిజన్లు, నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వృద్ధుడి ఆత్మహత్య

గౌరయ్య(ఫైల్)

చెన్నారావుపేట, డిసెంబర్ 2: వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బోజెర్వు గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాధారపు గౌరయ్య(70) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆరోగ్యం బాగా లేకపోవడం, ఇతర సమస్యల కారణంగా కొంతకాలం నుంచి మానసింగా కుంగిపోతున్నాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన గౌరయ్య శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి కుమారులు, బంధువులు వెతుకగా, తన పొలం వద్ద శనివారం ఉదయం చెట్టుకు వేలాడుతూ మృతదేహం కనిపించింది. యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Shivarathri Suman, S/o: Rajaiah, Age: 24 years, Occ: Agriculture, R/o: H.No. 3-45, Musthafapoor village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of House admeasuring 298.6 Square yards, built up area Thin sheet house 403.26 Square feets, bearing house number 2-5/49, within the boundaries

North: House of Shivarathri Srikanth
South: House of Shivarathri Ilaiah
East: M.C.R.B Godwon
West: GP Road
Is situated Musthafapoor village Bheemadevarapally mandal Hanamakonda dist.

Date: 02-12-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెక్కొండ శాఖ (20315),నెక్కొండ, వరంగల్ జిల్లా-506122

A/c No. HL-62463501805

స్వాధీనతా ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెక్కొండ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **31.12.2022** నాటికి నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 5,01,788/- (ఐదు లక్షల ఒక వేయి ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా **రుణగ్రహీత మరియు హామీదారులు: 1) మహమ్మద్ నఫీజ్ సుల్తానా, భర్త.** ఇబ్రహీం, ఇం.నం. 5-137, **పోలీస్ స్టేషన్** వీధి, నెక్కొండ, వరంగల్-506122, **హామీదారు: చల్లా కృష్ణారెడ్డి, తండ్రి.** వీరారెడ్డి, ఇం.నం. 5-57, బొడ్రాయి దగ్గర, నెక్కొండ, వరంగల్ - 506122 వారిని కోరుతూ **31.12.2022** తేదీగల **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ||వాటితో సహా పైన తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున 01.01.2023 నుండి భవిష్యత్ వడ్డీ కూడా మీరు చెల్లించాల్సింది ఉంది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **28 నవంబర్, 2023**న స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సదరు ఆస్తులతో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **31.12.2022** నాటికి **రూ. 5,01,788/- (ఐదు లక్షల ఒక వేయి ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు **01.01.2023** నుండి దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మొ||వి కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెక్కొండ శాఖ** యొక్క చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు రుణగ్రహీత/హామీదారులకు లభించే సమయం గురించి తెలియజేసే SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరణ

సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట్, జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ జిల్లా పరిధిలో వరంగల్ జిల్లాలో (ఇం.నం. 8-81 దగ్గర) నెక్కొండ గ్రామ పంచాయతీ, గ్రామం మరియు మండలం వద్ద గల సర్వే నం. 439/అ/3లో 92.7 చ.మీటర్లకు సమానమైన 113.3 చ.గజాల విస్తీర్ణం, ఖాళీ స్థలం/ఇంటి ప్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు:** డాక్యుమెంట్ నం.1596, తేది: 20.06.2021, **సరిహద్దులు:** తూర్పు: గుండవరపు దేవేందర్ రావు ఇల్లు మరియు రవీందర్ రావు ఇం.నం. 8-81, **పడమర:** బానోత్ సంగ్యతో ఉమ్మడి గోడ, **ఉత్తరం:** R&B (R.O.B) రోడ్, **దక్షిణం:** నెక్కొండ నుండి రెడ్లవాడ R&B రోడ్.

తేది: 28.11.2023 సం/-
ప్రదేశం: నెక్కొండ అధీకృత అధికారి